01ATP13_01ATP13.qxd 13-06-2023 PM 11:06 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 14 జూన్ 2023 పేజీలు : 04


# అనంతపురం జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా రాచమల్లు హరినాథరెడ్డి మళ్లీ నియామకం



అనంతపురం జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా రాచమల్లు హరినాథరెడ్డి

**అనంతపురం, జూన్ 13 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి)గా రాచమల్లు హరినాథరెడ్డిని నియమిస్తూ మంగళవారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జిఓ ప్రకారం 2026 సంవత్సరం జూన్ వరకు ఆ పదవిలో కొనసాగుతారు. 2020 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేస్తూ, పలు కేసులలో నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయడమే కాకుండా, పోలీసు ఉన్నతాధికారుల నుంచి పలు మార్లు ప్రశంసలు అందుకున్నారు. నీతి, నిజాయితీకి మారుపేరుగా మంచి పేరు సంపాదించారు. అతని నిజాయితీని, నిబద్ధతను గుర్తించి ప్రభుత్వం అతనికి మరోసారి అవకాశం కల్పించినది. ఇతని స్వగ్రామం గుంతకల్లు మండలం, అమిన్‌పల్లి గ్రామం. జీవితంలో కష్టపడి పైకి రావడమే కాక, గుంతకల్లు, గుత్తి మండలంలోని అనేక గ్రామాలలో కూడా చాలా మంచి పేరు సంపాదించారు. గతంలో కమ్యునిస్టు పాఈర్టలో నిజాయితీగా పనిచేసి మంచి నాయకునిగా గుర్తింపు పొందారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి, ఆ పార్టీలో చురుగ్గా పని చేస్తూ, 2011లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్రలో భాగంగా, గుంతకల్లు నియోజకవర్గానికి వచ్చిన సందర్భం లో, నక్కనదొడ్డి గ్రామంలో జగన్‌మోహన్‌రెడ్డి చేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరింప చేశారు. జిల్లాలోని అందరి శాసన సభ్యులతో కూడి మంచి సంబంధాలు కలిగి, ప్రజా సేవలో కూడా ముందుంటూ, అధికార పార్టీకి అన్ని విధ్యాలుగా సహకరిస్తూ, కీకల సమయాల్లో ముందుండి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటు న్నారు. ఆ సేవలను గుర్తించి, రెండవసారి కూడా జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




# మంత్రి ఉషాశ్రీ చరణ్ నాయకత్వంలో మేము పని చేయం

- వైసీపీలో లోకల్ వర్సెస్ నాన్ లోకల్..
- మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై వ్యతిరేక గళం వినిపించిన వైసీపీ లోకల్ నాయకులు
- లోకల్ అభ్యర్థికే టికెట్ ఇవ్వాలంటూ డిమాండ్..

**కళ్యాణదుర్గం, జూన్ 13 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్ వ్యతిరేక గళం నేతలు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ పై వ్యతిరేక గళం వినిపించారు. వైసీపీలో లోకల్ నాయకులు. దీంతో కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీలో లోకల్ వర్సెస్ నాన్ లోకల్‌గా మారింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై వైసీపీ సీనియర్ నేత బోయ తిప్పేస్వామి, నారాయణపురం వెంకటేష్, కురుబ సంఘం నాయకులు దొనస్వామి, కోనాపురం గంగాధర్, గోళ్ల సూరి రేవన్నలు తిరుగుబాటు చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ ద్వితీయ శ్రేణి నాయకులపై అక్రమ కేసులు బానాయించి పార్టీకి దూరం చేసిందంటూ మంత్రిపై మండిపడ్డారు. నీ అంత పాలనకు అడ్డు వస్తారనే భయంతో ద్వితీయ శ్రేణు నాయకులను పార్టీకి దూరం చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలోని రౌడీ ఇజాన్ని కళ్యాణదుర్గంలో చూపిస్తూ.. ప్రజలను గుప్పెట్లోకి పెట్టుకోవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం రావడానికి ఆనాటి టీడీపీ నాయకులతో కేసులు పెట్టించుకోని జీవితాలను జైలు పాలు చేసుకున్న మాపై మంత్రి ప్రతాపం చూపించారన్నారు. టీడీపీ నుంచి వచ్చిన మంత్రికి వైసీపీ నాయకుల కష్టాలు ఎలా తెలుస్తాయన్నారు. వైఎస్ జగన్‌ను సీఎంగా చూడాలనే పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు పనిచేశామని, తీరా ప్రభుత్వం వచ్చాక అక్రమ కేసులతో పార్టీ క్యాడర్‌ను నిర్వీర్యం చేసిందంటూ ఆరోపించారు. పార్టీ నాయకుల స్థితి గతులు స్థానిక నాయకులకే తెలుస్తుందని, స్థానికేతరులకు ఎలా తెలుస్తాయని అన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని స్థానిక నాయకులకు ఎవరికీ టికెట్ ఇచ్చిన గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన వైకాపా నాయకులు

# ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టాలి

- ఇళ్ల నిర్మాణంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు



జగనన్న లేఔట్‌లను పరిశీస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

**నల్లమాడ జూన్ 13 ప్రభాతవార్త,**

నవరత్నాలు..పేదలందరికీ ఇల్లు పథకం కింద జగనన్న లేఔట్‌లలో ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా గృహ నిర్మాణం శాఖ ఇబ్బంది చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మిగతా 4 లో




# ఫలించిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కృషి

- సహకార రంగంలో అమ్మ పాలడెయిరీ
- నేడే ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సవం







ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి , అమ్మ డెయిరీ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, జూన్ 13 ప్రభాతవార్త బ్యూరో**

సహకార రంగంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా పాడి రైతుల అభ్యున్నతే దేయంగా అమ్మ పాలడెయిరీని ఏర్పాటు చేయాలనే రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గత కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు ఫలించాయి. తోపుదుర్తి సహకార మహిళ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం జగనన్న లే ఔట్ల పక్కన పాలడెయిరీని ఏర్పాటు చేయాలని గత కొన్నేళ్లుగా ఎమ్మెల్యే తీవ్రంగా ప్రయత్నించారు. ఆ పాలడెయిరీకి అమ్మ డెయిరీ అని నామకరణం చేసి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా బుధవారం ప్రారంభోత్సవానికి మిగతా 3 లో







## సార్లు రాలే.. బడి తెరవలే.. !


పాఠశాల గదులకు తాలం వేసిన దృశ్యం

శెట్టూరు, జూన్ 13 ప్రభాతవార్త : మండలంలోని లక్ష్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశ్యాల వేసవి సెలవులు పూర్తయ్యాయి. మళ్లీ బడి గంట మోగింది. 42 రోజులపాటు ఆటపాటలతో గడిపిన చిన్నారులు సోమవారం నుంచి బడిబాట పట్టారు. జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో పలు సమస్యలు ఇంకా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. పాఠశాలలు సోమవారం పున:ప్రారంభం



ఉపాధ్యాయులు ఎవరూ రాకపోవడంతో బయట వేచి ఉన్న విద్యార్థిని, విద్యార్థులు

అయినా మరోవారం పాటు ఒంటిపూట బడి నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని డీఈఓ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 7:30 నుంచి 11:30 వరకు మాత్రమే పాఠశాలలు నిర్వహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 8:30 నుంచి 9 గంటల మధ్య విద్యార్థులకు రాగిజావ అందించాలని, మధ్యాహ్న భోజనం ఉన్న పాఠశాలల్లో 11:30 నుంచి 12 గంటలలోపు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసిన తరువాత విద్యార్థులకు ఇళ్లకు పంపాలి, కానీ ఉపాధ్యాయులు మాత్రం సమయపాలన పాటించడం లేదు. 7:50కు రిజిస్టర్లలో సంతకం, 10 లేదా 15 నిమిషాలపాటు ఫేషియల్ కోసం కాలయాపన, శెట్టూరు మండలంలోని లక్ష్మంపల్లి జడ్పి హై స్కూల్ పరిస్థితి ఇది. ఉదయం 7:30 దాటినా తాళాలతో దర్శనం ఇవ్వడం అనేది ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి సూచిక. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని కోల్పోయారు. గాడి తప్పిన వ్యవస్థను నియంత్రించవలసిన ప్రధానోపాధ్యాయుడు 8:30 దాటిన కానరాక పోవడం గమనార్హం. ప్రతినెలా క్రమం తప్పకుండా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారి నైపుణ్యాలను అంచనా వేయాలి. మండల విద్యాధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు చేసి విధి నిర్వహణలో అలసత్వం చూపే టీచర్లపై చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాలు, భోజనం, దుస్తులు వగైరా పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందే విధంగా విద్యాధికారులు చూడాలని గ్రామస్తులు వాపోతున్నారు.

## సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం


మాట్లాడుతున్న పిసిసి రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 13 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కళ్యాణదుర్గం నియోజకవర్గ నూతన సమన్వయ కమిటీ సభ్యులను ప్రకటించారు. ఈ సందర్భంగా నేడు పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. నూతన కమిటీలో తమకు స్థానం కల్పించినందుకు మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి, ప్రస్తుత పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు జంగా గౌతమ్, డిసిసి అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. పిసిసి రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి రఘువీరారెడ్డి సలహాలు, సూచనలు తీసుకుని గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీను బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు తిమ్మప్ప, ఏ బ్లాక్ అధ్యక్షుడు జియావుద్దీన్, బి.బ్లాక్ అధ్యక్షుడు మల్లయ్య, సీనియర్ నాయకుడు మూల ఎర్రిస్వామి, కంబదూరు మండల కన్వీనర్ ఈరన్న, డిసిసి కార్యదర్శి కొలిమి దాదా పీర్, ఎర్రగొండపురం కృష్ణమూర్తి, కరెంటు గోవిందు, ఖరీం సాబ్, గోని తిప్పేస్వామి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ ఉద్దీప్ సింహ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలపల్లిగ్రామ సచివాలయంను ఆకస్మికతనిఖీ చేసిన ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు


సచివాలయ రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూన్ 13 ప్రభాతవార్త, : మండలం లోని పిల్లలపల్లి గ్రామ సచివాలయంను మంగళవారం ఈఓపిఆర్ వెంకట్‌నాయుడు అకస్మికతనికీ చేశారు సచివాలయ రికార్డులను పరిశీలించిన అనంతరం ఉద్యోగుల హాజరును పరిశీలించి ప్రతిరోజు 10 గంటలకే సచివాలయంలో ఉద్యోగులు బయోమెట్రిక్ వేయాలని అన్నారు.ప్రజలకు అందుతున్న సంక్షేమఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలాచూడాలని అర్హులైనవారికి సంక్షేమఫలాలు అందలేదన్న విషయం తమవరకువస్తే చర్యలు తీసుకొంటామని అన్నారు వాలెంటీర్ల ద్వారా ప్రజలకు అందాల్సి సేవల్లో అలసత్వంవహిస్తే చర్యలు తీసుకోవాలని అన్నారు

## జగనన్న విద్యాకానుక పంపిణీ


విద్యాకానుకను పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూన్ 13 ప్రభాతవార్త, : మండలంలోని పిల్లపపల్లి గొంచిరెడ్డిపల్లి గ్రామాలలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను విద్యార్థులకు పంపిణీచేశారు. జగనన్న విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చేసి విద్యార్థులకు పంచి భవిష్యత్తుకు పునాదులు వేశారని అన్నారు నాడునేడు ద్వారా రెండు విడతల్లో పాఠశాలల అభివృద్ధి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని అన్నారు

## ఎంఈఓ సాయి కృష్ణ ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ


కిట్లను పంపిణి చేస్తున్న దృశ్యం

కంబదూరు, జూన్ 13, ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా పలు పాఠశాలలో ప్రభుత్వం అవదించిన జగనన్న విద్యా కానుక కిట్లను ఎంఈఓ పంపిణి చేశారు. ప్రధానంగా మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు కిట్లను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక కిట్లలలో స్కూల్ యూనిఫాం, సూలు, పుస్తకాలు, బెల్టు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లాలప్ప, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ


మాట్లాడుతున్న ఎంఎల్‌సి

హిందూపురం టౌన్, జూన్ 13 ప్రభాతవార్త : మండలం లోని బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వైకాపా నియోజకవర్గం ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులకు కిట్లనుఅందచేశారు. ఈసందర్భంగా ఎంఎల్‌సిఇక్బాల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో విద్యావ్యవస్థలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని అందుకు ఉదాహరణ జగనన్న విద్యాకానుక, నాడు - నేడు, జగనన్న వసతిదీవెన, తదితర పథకాలని అన్నారు. నాడు - నేడు ద్వారా రాష్ట్రంలో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులను అన్ని హంగులతో తీర్చదిద్దడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు చేయలేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొచ్చారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి గంగప్ప, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సప్పలమ్మజ్యోతుల మహోత్సవం


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


జ్యోతులు మోస్తున్న మహిళలు

హిందూపురం, జూన్ 13 ప్రభాతవార్త
హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరులో వెలసిన శ్రీసప్పలమ్మజ్యోతుల మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. అమ్మవారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం గ్రామంలోని మహిళలు అమ్మవారి జ్యోతులను మోశారు. ఈ జాతర మహోత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కళాశాలపై చర్యలు తీసుకోండి



నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హిందూపురం టౌన్, జూన్ 13 ప్రభాతవార్త : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ కళాశాలలో ఒక కోర్సునే పెట్టుకుని ఎంసెట్, జెఇఇ, వివిధ కోర్సుల పేరుతో కళాశాల నిర్వాహకులు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. దీంతో పాటు మెటీరియల్ పేరుతో అదనంగా భారాన్ని మోపుతున్నారన్నారు. కనీసం కళాశాలలో కనీస సౌకర్యాలు లేకుండా విద్యను వ్యాపారం చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న కళాశాలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయచంద్ర, చంద్రశేఖర్, హర్షకుమార్, మహేష్, భగత్, అభి, వినోద్, నిశాంత్, గోవర్ధన్, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాకానుక కిట్ల పంపిణీ


జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, జూన్ 13 ప్రభాతవార్త : మండల పరిధిలో ఆవులన్న గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో ఆవులన్న సర్పంచు రామ్మోహన్ చౌదరి, నారాయణస్వామి ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ తెరవగానే అన్ని పంపిణీ చేసినందుకు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## తహశీల్దారు, మండల పరిషత్ అధికారులకు సన్మానం చేసిన సీర్పి గ్రామస్తులు


అధికారులను సన్మానిస్తున్న గ్రామస్తులు

బెలుగుప్ప, జూన్ 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో తహశీల్దార్ ఎ.హుస్సేన్‌పీరా, మండల పరిషత్ అధికారి రామచంద్రకు పదవీ బాధ్యతలు చేపట్టన అధికారులకు సీర్పి గ్రామస్తులు సమాచార రాష్ట్ర సెక్రెటరీ బసవరాజు స్వామి, శ్రీనివాసులు, సాయిరామ్, తిప్పేస్వామి, నారాయణస్వామి తదితరులు కలిసి ఇద్దరు అధికారులు శాలువాతో సన్మానించారు.

## జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ


విద్యాకానుక కిట్లను పంపిణి చేస్తున్న దృశ్యం

కంబదూరు, జూన్ 13, ప్రభాతవార్త: మండలానికి సంబంధించిన 2023- 2024 విద్యా సంవత్సరం జగనన్న విద్యా కానుక కిట్లను కంబదూరు ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం వైసీపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని నాడు నేడు పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్‌ను ఆలోచించి విద్యా కానుక కిట్లను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళాకారుల సంక్షేమ డైరెక్టర్ అండేపల్లి బాబురెడ్డి, జడ్పిటిసి గుద్దేళ్ల నాగరాజు, కంబదూరు మండల పరిషత్ అధ్యక్షురాలు తిమ్మరాజమ్మ గోవింద్, మండల సచివాలయ కన్వీనర్ గంగాధర్, సీనియర్ నాయకులు నీలి శంకరప్ప తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ


జేవికె కిట్లను అందిస్తున్న ఎంఈఓ అరుణమ్మ, హెచ్‌ఎం, స్కూల్ చైర్మన్

కనగానపల్లి, జూన్ 13 ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ఎంపిపి, యూపి, జడ్పి హై స్కూల్ కస్తూర్బా విద్యాలయం మోడల్ స్కూల్‌లో జగనన్న విద్యాకానుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులకు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని జడ్పి హై స్కూల్, బిసి కాలనీ 2 ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వేలాది రూపాయలు ఖర్చు చేసి నోట్ పుస్తకాలు, టెక్ట్స్ బుక్స్, బూట్లు, బెల్టు, బ్యాగు ప్రతి విద్యార్థికి ప్రతి సంవత్సరం అందజేస్తున్నారని విద్యార్థులుగా బాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్‌ఎం లక్ష్మిదేవి, బిసి కాలనీ 2 ఎంపిపి స్కూల్ చైర్మన్ వలగొండ నవిత, వీరనారప్ప, బీసికాలనీ 2ఎంపిపిస్కూల్ హెచ్‌ఎంఉషారాణి, ఎంఐఎస్ మండల కోఆర్డినేటర్ రామన్న, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కరియమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి


కరియమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, జూన్ 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని గునేమోరు బాగిల్ గ్రామంలో కరియమ్మ దేవి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నారాయణప్ప, వైస్ సర్పంచు గీతా రంగనాథ్, టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు బాలేపల్లిరాజు, నాగభూషణ్, లాక్కున్న, నారప్ప, నరసింహమూర్తి, మోహన్, అప్పి, నాగరాజు, మంజునాథ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యాన్ని భరించలేక చెరువులో పడి మృతి


మృతి చెందిన మహిళ దృశ్యం

అమరాపురం, జూన్ 13, ప్రభాతవార్త: అమరాపురం పట్టణానికి చెందిన శ్రీనివాసరావు భర్య లలిత (52) ఆనారోగ్యన్ని భరించలేక మానశికంగా భాదపడుతు జీవితంపై విరక్తి చెంది అమరాపురం చెరువులో శివాలయం వద్ద నీటిలో పడి మృతి చెందిన సంగటన చోటుచేసుకున్నట్లు ఎఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. మృతిరాలు అన్న రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల మేరకు 30 సంవత్సరాల క్రితం మృతిరాలికి వివాహం అయినట్లు సంతానం లేని కారణంగా మానశికంగా భాదపడుతుండేదని దీనికి తోడు సుగర్ వ్యాధి వచ్చినందున మానశికంగా ఇబ్బంది పడుతూ జీవతంపై విరక్తి చేంది చెరువులో పడి మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు అయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

## మాతాశిశు మరణాల పట్ల జిల్లా వైద్యాధికారి సమీక్ష


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం) జూన్ 13, ప్రభాతవార్త
ప్రతి నెలా రెండవ మంగళవారం నిర్వహించే మాతా శిశు మరణాల సమీక్ష సమావేశంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు జిల్లా వైద్యాధికారి డా.ఎస్.వికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మాతృమరణాలు రామగిరి మండలం, ధర్మవరం మండలంలో ఒక్కొక్కటి చొప్పున, శిశుమరణాలు సోమందేపల్లిలో-2, గాండ్లపెంట-2, ధర్మవరం-1, రామిగిరి-1, బత్తలపల్లి-1 చొప్పున మొత్తం 7 శిశుమరణాలు, 2 మాతృమరణాలు సంభవించినట్లు అధికారులు తెలియజేశారు. ఈ కేసులకు సంబంధించి లోపాలను వెతికి వాటిని సరి చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి ఆదేశించారు. మనమంతా తల్లి, బిడ్డలను కాపాడేందుకే పని చేస్తున్నామన్న విషయాన్ని మరచిపోరాదని డిఐఓ డా.డి.కృష్ణయ్య గుర్తు చేశారు. డిసిహెచ్ఎస్ డా.ఎం.తిప్పేంద్ర నాయక్, డా.టి.సెల్వియా సోలోమాన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.నజీర్, పిడియాట్రీషియన్ డా.ఎం.పద్మలత, హెచ్ఓడిఓబిజి డిపిహెచ్ఎన్ ఓ.వీరమ్మ తదితరులు ప్రతి నెలా మాతృశిశు మరణాలపై సమీక్షించి ఎక్కడ లోపాలున్నాయి? ఏ విధంగా పరిష్కరించాలి? అని సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా మాతృ మరణాలు, శిశుమరణాలు జరిగిన పిహెచ్‌సి వైద్యాధికారులు సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెండి కవచధారణలో శ్రీ నెట్టికంటుడు

- సాంప్రదాయంగా శ్రీవారి దేవస్థానం ప్రాకారోత్సవం
- ప్రాకారోత్సవంలో భక్తాదులు కరువుగా ఫోటో ఫోజులుగా అధికారులు,సిబ్బంది తీరు..?


విశేష అలంకరణలో పల్లకిపై శ్రీ నెట్టికంటుని ఉత్సవమూర్తి

గుంతకల్లు, జూన్ 13 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో మంగళవారం శ్రీవారు (మూలవరులు) వెండి కవచధారణ గావింపుగా విశేష అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. శ్రీవారికి అత్యంత ప్రీతికరమైన వారములలో శనివారం, మంగళవారము దినములు అత్యంత విశిష్టతగా ప్రతీతి. ఈ సందర్భంను పురస్కరించుకుని ఆలయ అధికారుల పర్యవేక్షణలో వేదపండితులు, ఆలయ అర్చక బృందం సంయుక్తంగా శ్రీవారికి వైధికంగా వేదమంత్రోత్సారణల నడుమ అభిషేకాల అనంతరం వెండి కవచధారణగా ప్రత్యేక పుష్పముల అలంకరణ గావింపుతో విశేష పూజలను చేపట్టారు. ఈక్రమంలో భక్తాదులు శ్రీవారిని దర్శించుకుని వారివారి మ్రొక్కులను తీర్చుకున్నారు. సాయంత్రం అర్చక బృందం యధావిధిగా శ్రీవారి ఉత్సవమూర్తిని విశేష పూజలతో ప్రత్యేక పల్లకిపై ఉపస్థితించి ఆలయ, దేవస్థానం ప్రాకారోత్సవ కార్యక్రమంను ఆలయ సాంప్రదాయ పద్ధతిన నిర్వహించారు. కాగా స్థానికంగా శ్రీవారిదేవాలయ ప్రాకారోత్సవం సందర్భంగా భక్తాదుల పట్ల ప్రాధాన్యత లేమిగా ఆలయ అధికారులు, సిబ్బంది విధుల్లో కేవలం ఫోటోలకు ఫోజులుగా చేష్టలున్నాయంటూ పలువిమర్శలుగా గుసగుసలు వినిపించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, అరకొరగా భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## కొళాయి నీటి శుద్ధతను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్


ఓ నివాసం వద్ద కొళాయి సరఫరాలోని నీటి శుద్ధతను పరిశీలిస్తున్న మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున.

గుంతకల్లు, జూన్ 13 ప్రభాతవార్త పట్టణంలోని 14వ వార్డులో మంగళవారం మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున పర్యటనలో భాగంగా పలు నివాసాలలోని మున్సిపల్ కొళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా నీటి శుద్ధతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సదరు వార్డులోని నివాసిత కుటుంబ సభ్యులను పరామర్శించి వార్డు సమస్యలపై తనదైనశైలిలో ఆరా తీస్తూ వివరాలను సేకరించారు. ఈక్రమంలోనే ఆ ప్రాంతంలో ఆయన తన సిబ్బందిచే మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటి శుద్ధత పట్ల ఆర్‌సి టెస్ట్ నిర్వహించారు. తదుపరి ఆయా వార్డు ప్రజలకు నీటి నాణ్యత పట్ల అవగాహన కల్పిస్తూ నీటిని వృధా చేయరాదని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఈశ్వరయ్య, డిఇ హేమచంద్ర, ఎఇ శ్రీకాంత్‌లతో పాటు వాటర్ సప్లయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో యువకుడిపై దాడి

- యువకుడికి తీవ్ర గాయాలు
- దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు


దాడిలో గాయపడిన యువకుడు

గోరంట్ల,జూన్ 13,ప్రభాతవార్త:
భూ వివాధంలో యువకుడిపై మేనమామదాడి చేయడంతో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకోంది. బాధితులడు లక్ష్మిపతి తెలిపిన వివరాల మేరకు మండలంలోని జీనం వానపల్లి వద్ద గోరంట్ల పోలంలో సర్వే నెంబర్ 552-2లో ఆరు ఎకరాల భూమి ఉండగా కొంతకాలంగా గంగాద్రి, వెంకటాద్రి, లక్ష్మిపతిలు తమకు హక్కుఉందని పోలీస్ స్టేషన్‌కు వేళ్లారు. అయితే గంగాద్రి ఒక్క ఎకరా భూమి మరోకరికి విక్రయించి అగ్రిమెంట్ చేయించారు. అయితే లక్ష్మిపతి తన తల్లి రత్నమ్మకు 15 సెంట్లు భూమి వాటా రావాల్సి ఉందనీ అడ్డు పడగా వెంకటాద్రి కూడా అదే సర్వే నంబర్లు ఎకరా 65 సెంట్లు భూమి తమకు ఉందని పోలీసులకు పిర్యాధు చేయడంతో పాటు కోర్టుకు వేళ్లాడు. భూమిని కోనుగోలు చేసిన వారు రాళ్లు పాతడానికి రావడంతో లక్ష్మిపతి తన భూమిని తనకే ఇవ్వాలని తన తల్లికి వాటా రావాలని రాళ్ల పాతడానికి అడ్డు తగలడంతో గంగాద్రి వర్గం దాడి చేసినట్లు తెలిపారు. దీంతో లక్ష్మిపతి తలకు కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించగా పరిస్థితి విషమించడంతో హిందూపురం ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. సంఘటన తెలుసుకున్న ఎస్ఐ ఇక్బాల్ భాషా ప్రభుత్వ అసుపత్రికి చేరుకోని దాడి జరిగిన సంఘటనపై విచారణ జరిపి కేసు నమోదు చేసు కోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు ప్రపంచ రక్తదాన దినోత్సవం

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం) , జూన్ 13, ప్రభాతవార్త
ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదిన రక్తం గ్రూపులను కనుగొన్న శాస్త్ర వేత్త కార్లలాం డ్‌స్టీనర్ యొక్క పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించుకుంటున్నట్లు జిల్లా వైద్యఆరోగ్య శాఖఅధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, ఎయిడ్స్ మరియు టిబిఅధికారి డా.తిప్పయ్యలు తెలియజేశారు. కావున రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి స్వచ్ఛంధంగా రక్తదానం చేసేలా ప్రోత్సహించేందుకు బుధవారం పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వచ్ఛంధ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. కావున విద్యార్థులు, యువత, స్వచ్ఛంధ సంస్థల కార్యకర్తలు, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది స్వచ్ఛంధంగా రక్తదానం చేసి ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. రక్తదానం వల్ల ఎటువంటి బలహీనత రాదని, 300 మిల్లీలీటర్ల రక్తంమాత్రమే సేకరించడం జరుగుతుందని, ఒక వ్యక్తి చేసే రక్తదానం ముగ్గురికి ప్రాణదానమౌతుందన్నారు.

## జగనన్న అందిస్తున్న పంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల


వృద్ధురాలితో యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

గోరంట్ల, జూన్ 13, ప్రభాతవార్త: జగనన్న అందిస్తున్న పంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమెమ్మల్యే శంకర నారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని వానవోలు గ్రామ పంచయితీలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తోలుత గజ మాలలతో, దుశాశ్శలవాలతో ఎమ్మెల్యే మాలగుండ్లను ఉప సర్పంచ్ బుల్లెట్ బాబు, సర్పంచ్ శ్రీరాములు, సింగిల్ విండో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఎంపిటిసి హరనాథ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడప గడపకు వేళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుల మత పార్టీలకతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వివరిస్తూ ఇంకా ఎవరికైనా పథకాలు అందలేదా, ఏ కారణాల చేత అందలేదో అడిగి అక్కడికి అక్కడే అధికారులతో చర్చించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్య మంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పారదర్శకంగా ఆమలు చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామిలలో 99 శాతం పైగా నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామిలనుసైతం అమలుచేస్తూ పేదలపై చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పరంగా లబ్ధి చేకూరాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని, ఇలాంటి సంక్షేమపథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిని చేసుకోవాల్సిన అవసరం మనపై ఉందని, అందుకే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించి వైసీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీలామూర్తి, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషన్‌రెడ్డి, ఏపీ ఎన్‌జిఓ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మండల అధికారులు, సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి (సమర), శ్రీనీవాసులు, భాస్కర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, ఓబులరెడ్డి, సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

## - స్మార్ట్ మీటర్ల ముసుగులో ప్రజాధనాన్ని దోచిపెట్టడాన్ని అరికట్టాలి

అనంతపురం, జూన్ 13 ప్రభాతవార్త

రోజురోజుకు పెంచుతున్న విద్యుత్ చార్జీలను తగ్గించాలని సీపీఐ న్యూ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక (ఏపిఎస్)సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు ముత్తుజ, అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచిందని, ట్రూ అఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం, సర్‌చార్జీ, ఇలా అనేక రపాల్లో ప్రజల నుంచి సుమారు 25వేల కోట్లు ముక్కి పిండి వసూలు చేసిందన్నారు. అనంతరం అధికారుకుల వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా కమిటీ స౦భ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, న్యూ కమి టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు లక్ష్మినారాయణ, అన్వర్, సిప టి యు న్యూ నగర అధ్యక్షుడు గురు రాజు, మున్సిపల్ యూని యన్ నగర కార్యదర్శి తిరుమలేష్, ఆటో యూనియన్ న్యూ నగర అధ్య క్షుడు ఆజాం, లింగారెడ్డి, గఫూర్, జెఎన్‌టియు శీన తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే సిఎం లక్ష్యం

## యూత్ కన్వీనర్ డా.శ్రీనివాసులు,సర్పంచ్ తేజశ్వణీ

అనంతపురం రూరల్,జూన్13ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రూరల్ మండల యూత్ కన్వీనర్ డాక్టర్. కె.శ్రీనివాసులు,సర్పంచ్ తేజశ్వణీ పేర్కొన్నారు.మంగళవారం కక్కలపల్లి కాలనీ పంచాయితీ జాకీర్ కొట్టాలలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు జగనన్న విద్య కానుల కీట్లను వారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మో హన్‌రెడ్డి విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తు స్కూల్,ఆసుపత్రుల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో ఒకటైనా విద్యను అభివృద్ధి చేయడం కోసం నాడు నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలల రూపురే ఖలను మార్చేవేయడంతో నేడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయ ంగా పెరగడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యా ర్థులకు సిఎం జగన్ ఒక తండ్రిలా గా, ఒక మామలాగా ఆలోచన చే సి వారికి పాఠశాలలో పౌష్టికాహా రమైన భోజనం అందించడంతో పాటు జగనన్న విద్య కానుక పేరు తో బుక్కులు, నోట్స్‌లు, స్కూల్ బట్టలు, బూట్లుతో వారికి కావల సిన అన్నీ సౌకర్యాలను కల్పిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల విద్య కమిటీ చైర్మన్ దేవి,వార్డు సభ్యులు అన్న, హను మంతు, నాయకులు భాషా,సలీమ్, చంద్ర మౌళి,పాఠశాల సిబ్బంది, వలంటర్లీ, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు జగనన్న విద్య కానుక పంపిణీ చేస్తున్న దృశ్యం

# బిసిల అభ్యున్నతికి పాటుపడేది తెలుగుదేశం పార్టీనే

## - వడ్డే సాధికార జిల్లా అధ్యక్షుడు వన్నూరు

గార్లదిన్నె, జూన్ 13 ప్రభాతవార్త

గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆర్.జితేంద్రగౌడ్ ఆదేశాల మేరకు బిసి పోరుబాట కార్యక్రమాన్ని పామిడి మండల కేంద్రంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వడ్డే సాధికార కమిటీ జిల్లా అధ్యక్షుడు వడ్డే వన్నూరు ఆధ్వర యంలో కార్యక్రమం జరగడం జరిగంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వడ్డే వన్నూరు మాట్లాడుతూ.. బిసిల అభ్యున్నతికి పాటుపడే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యప డుతుం దని అన్ని రంగాల్లో బిసిలకు సముచిత న్యాయం రాజకీయంగా, ఆర్థిక పరం గా అభివృద్ధి చెందాలన్నా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుతోనే సాధ్య పడుతుందని అందుకే రాబోయే ఎన్నికల్లో తెలుగుదే శం పార్టీలో గెలిపించి బిసిలు అభ్యున్నతికి పాటుపడదామని వారు తెలియ జేశారు. కార్యక్రమంలో జిల్లా వడ్డెర సాధికార కమిటీ సభ్యులు ఎల్ఐసి ఆది నారాయణ వడ్డే మహానందు ఎక్స్ ఆత్మ కమిటీ చైర్మన్ ఆనం ద్‌బాబు గుంతకల్లు నియో జక వర్గం తెలుగు యువత ప్రదా న కార్యదర్శి వడ్డే సుదర్శన్ బాబు క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్ ఓబు లాపురం వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివా సులు, సీనియర్ నాయకుడు వడ్డే సుంకిరెడ్డి, వడ్డే రమేష్, వడ్డే నాగేంద్ర, వడ్డే మురళీ, వడ్డే వెంకటేష్, కట్టకిందపల్లి, ఈశ్వ౦య్య, వడ్డేచిన్న మురళీ తదితరులు పాల్గొన్నారు.



బిసి పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

# బిసి గురుకులాల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 20న రాత పరీక్ష

అనంతపురం న్యూటౌన్, జూన్ 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశా లలో ఖాళీగా ఉన్న సీట్లను ఆయా రిజర్వేషన్లు అనుసరించి రాత పరీక్ష ద్వారా భర్తీ చేస్తున్నట్లు ఇది వరకే ఒక ప్రకటనలో తెలిపారు. దానిక నుగుణంగా నార్పల పాఠశాలలో 20 సీట్లకుగాను 84 దరఖాస్తులు, గోనభా వి పాఠశా లలో 9 సీట్లకుగాను 45 దరఖాస్తులు, డి.హీరేహాల్ పాఠశా లలో 03 సీట్లకుగాను 10 దరఖాస్తులు, కుందుర్పి పాఠశాలలో 42 సీట్లకు గాను 86 దరఖాస్తులు, కొనకొండ పాఠశాలలో 03 సీట్లకుగాను 29 దరఖా స్తులు వచ్చినట్లు ప్రిన్సిపల్ కన్వీనర్ సంగీత కుమారి తెలియజేశారు. రాత పరీక్ష ఈ నెల అనగా జూన్ 20వ తేది మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 12:30 గంటల వరకు నిర్వహజస్తున్నామన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యా ర్థులు ప్రస్తుతం చదువుతున్న తరగతి కాకుండా పూర్వపు తరగతి పాఠ్యా ంశాల ఆధారంగా నిర్వహిస్తున్నామన్నారు. 6, 7 తరగతులకు రాత పరీక్ష తెలుగులో 10 మార్కులు, ఇంగ్లీషులో 10 మార్కులు, గణితంలో 15 మా ర్కులకు, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్‌లో 15 మార్కులకు, 8, 9వ తరగతులకు తెలుగులో 05 మార్కులకు, ఇంగ్లీష్‌లో 10 మార్కులకు, గణిత ంలో 15 మార్కులకు, సైన్స్‌లో 10 మార్కులకు సోషల్ స్టడీస్, జనరల్ నాలెడ్జ కలిపి 10 మార్కులకు ప్రశ్నాపత్రం ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యా ర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే చేరుకోవాలని ప్రకటనలో తెలిపారు.

# మైనార్టీలకు సీఎం జగన్ చేస్తున్న మేలును గుర్తించండి

## - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం,

జూన్ 13 ప్రభాతవార్త

మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మేలును వర్తింపచేయాలని నగర మేయర్ మహ్మద్ వసీం ముస్లిం మైనార్టీ మత పెద్ద లకు సూచిం చారు. నగరంలోని 2వ రోడ్డు మసీదులో హార్‌దిల్ మే వైఎస్ ఆర్.. హమ్‌సబ్ జగన్ కె సాత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మే యర్ వసీం, ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు సైఫుల్లా బేగ్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. దేశంలో ఎక్క డ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి మైనార్టీలకు రాజ కీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపును ఇస్తున్నారన్నారు. గత టీడీపీ పాలనలో మైనార్టీలను ఓటు బ్యాంకు గానే వాడుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో కార్పోరేటర్లు ఇషాక్, రహంతుల్లా, నాయకులు ఖాదర్, జావిద్, షేక్షావలి, గఫార్, ఖాదర్, ఏ1రఫి, ముతవల్లి ఫరీదుద్దీన్, పర్వీష్, ఇమామ్ యూ సుఫ్ ఖాన్, షేక్షా, ముహీబ్, మదర్వాలి తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం మత పెద్దలకు వివరిస్తున్న మేయర్ వసీం

# భూముల రీ సర్వేకు సహకరించండి

## - రైతులను కోరిన అధికారులు

పామిడి,

జూన్ 13 ప్రభాతవార్త

భవిష్యత్తులో భూ వివాదాల పరిష్కారమే లక్ష్యంగా భూముల రీ సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అందువల్ల రైతులు సహకరించాలని రెవెన్యూ అధికారులు కోరారు. మండల పరిదిలోని జి.కొట్టాల, దేవరపల్లి, నేమళ్ళపల్లి గ్రామాల్లో మంగళ వారం జాయింట్ కలెక్టర్ ఉత్తర్వుల మేరకు రెవెన్యూ అధికారులు భూముల రీ సర్వేలో బాగంగా ట్రూథింగ్ పనులను చేయిస్తున్నారు. సర్వేయర్ భూమి సర్వేకు వచ్చినప్పుడు ప్రతిరైతూ తప్పకుండా హాజరై తమ పొలాల సరిహ ద్దులను చూపిస్తూ సహకరించాలన్నారు. రైతు పత్రాపుల్లయ్యకు చెందిన జి.కొట్టాల పొలానికి సర్వేకు వెళ్ళిన అధికారులు పొలానికి సంబందించి పట్టా, డాక్యుమెంట్ ఇతరత్ర వాటిపై రైతు పత్రాపుల్లయ్యతో చర్చించారు. అనంతరం భూముల రీ సర్వేపై ఆర్ఐ క్రాంతికుమార్ రైతులకు అవగాహణ కల్పించారు. రెవెనూ య్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైతు పత్రాపుల్లయ్యతో మాట్లాడుతున్న అధికారులు

# లక్ష్మిదేవి కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ

శింగనమల,

జూన్ 13 ప్రభాతవార్త

ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి తరిమెల గ్రామంలోమృతిచెందిన లక్ష్మిదేవి మృతదేహానికి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివా సులు నివాళులు అర్పించార. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యంగా ఉండండి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అని భరోసా కల్పిస్తూ ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు కేశవరెడ్డి తలా 10 వేల చొప్పున 20వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టీడీపీ నాయకులు దాసరి గంగాధర్, బండి పరుశురామ్, జంగం శెట్టి నవీన్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మిదేవి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

# విద్యార్థులకు తమ వద్ద ఉన్న ట్యాబులను ఉపాధ్యాయులతో పరిశీలింపచేసుకోవాలి - డిఇఓ

అనంతపురం న్యూటౌన్, జూన్ 13 ప్రభాతవార్త

గత విద్యా సంవత్సరం బై జూస్ కంటెంట్ కలిగిన ట్యాబులు అందజేయ బడ్డ ప్రతి విద్యార్థి తమ యొక్క ట్యాబును ఈ నెల 14వ తేది తప్పక పాఠశాలకి తీసుకెళ్లి తమ యొక్క తరగతి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులచే వాటిని పరిశీలింప చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు ఆ ట్యాబులను పరిశీలన చేసి వాటి యొక్క వర్కింగ్ కండిష న్ను, విద్యార్థి సెలవు దినములలో వినియోగించిన వివరాలను నమోదు చేసు కుని మండల విద్యాశాఖ అధికారుల ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాల యమునకు అందజేయవలెనని, ఏ విద్యార్థి యొక్క ట్యాబు అయినా పని చేయనున్నట్లు గుర్తించినట్లైయితే వెంటనే టెక్నికల్ పర్సన్‌ల హెల్ ్ప లైన్ నెంబర్లకి కాల్ చేసి వారు చెప్పే సూచనల ఆధారంగా ఆ ట్యాబులను సరి చేయించి విద్యార్థులకు అందజేయాలని, ఇది ప్రతి పాఠశాల 4ఎం టీచర్ల బా ధ్యత అని తెలియజేశారు.ఇతర సహాయార్థం 8977010222, 8977506444, 8977609444 నెంబర్లను సంప్రదించాలని జిల్లా నోడల్ అధికారి నెంబర్ 9491777766లో సంప్రదించాలన్నారు.

# చిరుదాన్యాల పంటలు ప్రత్యామ్నాయం కావాలి

## - మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర

పామిడి,

జూన్ 13 ప్రభాతవార్త

రైతన్నలు ప్రత్యామ్నాయ పంటలుగా చిరుదాన్యాలకు ప్రా ధాన్యతను ఇవ్వాల్సిన అవస రం ఎంతైనావుందని మండల వ్యవ సాయ అధికారిణి లీనా వసు ంధర పేర్కొన్నారు. మండల పరి దిలోని ఎద్దులపల్లిలో మ ండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర ఆధ్వర్యంలో మంగళ వారం అంతార్జా తీయ చిరుదాన్యాల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం ఆర్బీకేల ద్వార పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరు వులు, పరికరాలను అందజేయటం జరుగుతోందన్నారు. పంటల సాగు లో అధిక దిగుబడులను సాధించేందుకు మెలుక వలను తెలియజేస్తున్న వ్యవసా యశాఖ ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిని కేంద్రీకరించాలని అనేక సందర్భా ల్లో రైతులకు తెలి యజేయటం జరిగిందని తెలిపారు. అనంతరం చిరుదా నా ్యలు జొన్న, సజ్జ, కొర్ర పంటలను సాగు చేయాలని తెలియజేస్తూ చిరుదా న్యాల ప్రాముఖ్య తను వివరించారు. సర్పంచు వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యులు సుధర్శన్ శర్మ, ఏఈఓ శ్రీనివాసరావు, ఎంపీఈఓ ఆదినారాయణ, వీఎస్ఏ ఆదినారా యణ, రైతులు సాయినా ధ్‌రెడ్డి, వెంకట్రా మిరెడ్డి, ప్రసాద్, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.



చిరుదాన్యాల పంటలపై అవగాహణ కల్పిస్తున్న ఏఓ లీనా వసుంధర

# విందుకు హాజరైన బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల,

జూన్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవిందరా వు పేట గ్రామానికి చెందిన చాకలి బాలముని శివపురం గ్రామం, పెద్దమ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి మంగళ వారం సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలముని కుటుంబ సభ్యులు బొమ్మనశ్రీరామిరెడ్డి దంపతులు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, పట్నం శివయ్య, వెస్ట్ నర్సాపురం సర్పంచు గోపాల్‌రెడ్డి, వెంకటరమణ, లోకనాథ్ తదితరులు హాజరయ్యారు.



బొమ్మనశ్రీరామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

# బిసిల మధ్య చిచ్చు పెట్టడం హేయం

## - బిసి సంఘం రాయలసీమ అధ్యక్షులు చంద్రాచర్ల హరి

అనంతపురం కల్చరల్, జూన్ 13 ప్రభాతవార్త

ఇప్పుడిప్పుడే ప్రశాంతతవైపు అడుగులేస్తున్న యల్లనూరు మండలంలో కొందరు స్వార్థపరులు బీసీల మధ్య చిచ్చు పెట్టి తమ ఆధిపత్యం కోసం ఫ్యాక్షన్ వైపు అడుగులు వేసేలా చేస్తున్నారంటూ.. వాల్మీకి సంఘం నాయకులు చంద్రాచర్ల హరి, బ్రహ్మయ్య, వీర రామంజి, గుత్తి శ్రీధర్ మండి పడ్డా రు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యత కోసం కృషి చేయాల్సిన రాజకీయ నాయకులు వర్గపోరాటకు మద్దతు ఇవ్వడం తగదన్నారు. మంగళవారం గాయపడిన బాధితులను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బొప్పేపల్లి గ్రామంలో సోమవారం అమ్మవారి బోనాల సమర్పణ వద్ద నెలకొన్న చిన్న సంఘటనను గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు తమ ఆధిపత్యం కోసం దాడులు చేయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. గాయపడిన వాల్మీకి శివ, ఓబులేసులను పరామర్శించి గాయపడ్డ బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు సైతం ఫిర్యాదు స్వీకరించేందుకు ఐదు గంటలపాటు వారిని వేధించడం పోలీసుల ఆసమర్థతకు అద్దం పడుతోం దన్నారు. బాధితులకు అండగా ఉండకుండా దా డులకు పాల్పడి న వారికే వెన్నుదన్నుగా నిలిచి బాధితులపైన అక్రమ హత్య యత్నం కేసులు బనాయి ంచడం బాధాకరం, అన్యాయవ న్నారు. బాధితు లపై కేసులు బనాయించడంపై చూపించిన చొరవను, దాడులకు ప్రోత్స హించిన వారిపై ఎందుకు చూ పించలేకపో యారని పోలీసుల తీరును సంఘం నేతలు ప్రశ్నించారు. ఇందులో ప్రధానం గా ఉన్నతస్థాయి పోలీసు అధికారి కేసును పూర్తిస్థాయిలో తప్పుదోవ పట్టించేలా వ్యవహరించడం న్యాయం పోరాటానికి సిద్దమవుతున్నామన్నారు. బాధితులపై హత్యాయత ్న కేసు తీసివేసి ఉన్నతస్థాయి అధికారి నేతృత్వంలో విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చేయాలని వారు కోరారు. అలాకాని పక్షంలో బాధితులకు అండగా జిల్లాలోని వాల్మీకులు అండగా, ఐక్యంగా ఉంటారని తెలియజేస్తూ, తక్షణమే న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొట్టు కిష్టప్ప, ఓబులేసు, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి సంఘం రాయలసీమ అధ్యక్షులు చంద్రాచర్ల హరి

# విందుకు హాజరైన బండారు శ్రావణిశ్రీ

శింగనమల,

జూన్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవిందరా యుని పేట గ్రామానికి చెందిన చాకలి మునేశ్వర ఆహ్వానం మేం ౕకు శివపురం పెద్దమ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన విందు కార్యక్ర మంలో టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ హాజ రయ్యారు. అలాగే శింగన మల గ్రామానికి చెందిన కూరగాయల సత్తి హాజరయ్యారు. ఆమె వెంట టీడీపీ నేత లు జిసిబాబు, మాజీ మండల కన్వీ నర్ చితంబర దొర, పెరవలి చిదా నంద నాయుడు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



బాలముని కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బండారు శ్రావణిశ్రీ

# ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

శింగనమల,

జూన్ 13 ప్రభాతవార్త

ఈ నెల 15వ తేది గురువారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేసినట్లు తెలుగు యువత నాయకులు పేర్కొన్నా రు. మంగళవారం వారి పార్టీ క్యాంపు కార్యాలయంలో మాట్లా డుతూ.. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనిఆవసులు జన్మదినం సందర్భంగా పేదలకు వస్త్రధానం, అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఆత్మారామ స్వామి దేవాలయంలో పూజలు చేసుకుని అనంతరం ర్యాలీగా మసూద్ స్వామి దర్గా గ్రౌండ్‌లో జన్మదిన వేడుకల కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, బండి పరుశురామ్, బెస్త నారాయణస్వామి, మహ్మద్‌గౌస్, దేరంగుల శంకరయ్య, దైవయత్నం, మల్లికార్జున, కాయల సురేష్‌యాదవ్, వడ్డే పవన్, బండి వెంకటనారాయణ, మసూద్‌వలి, జంగం శెట్టి నవీన్, అట్టేశీన, రంగస్వామి, దండు రామదాసు, రమణయ్య, ప్రకాష్, శివ, బాబా వలి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నేతలు

# ఆరోగ్యానికి ఐదు సూత్రాలు తప్పనిసరి

అనంతపురం ఓల్డ్‌టౌన్,

జూన్ 13 ప్రభాతవార్త

నిత్య జీవితంలో నిరంతరం ఎన్నో రుగ్మతలు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో ఆరోగ్య సంరక్షణకు ఐదు సూత్రా లు తప్పనిసరిగా పాటించా లని ఫిట్ ఇండియా లిమిటెడ్ నిపు ణుడు పవన్ పేర్కొన్నారు. పివి కెకె డిగ్రీ, పిజి కళాశాల సెమినార్ హాల్‌లో ఆరోగ్యానికి ఐదు సూత్రాలు అనే అంశంపై మంగళ౦వారం పిజి ప్రిన్సిపాల్ డాక్టర్ మునికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ వృత్తి జీవితంలో మానసిక ఒత్తిడి నియంత్రణ కల్పనకు వ్యాయామం, యోగ, క్రీడలు, శారీరక దృఢత్వం, స్నేహసంపదను పెంపొందించుకోవాలని సూచిం చారు. ఈ కార్య క్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ వీరప్రకాష్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ఫిట్ ఇండియా లిమిటెడ్ నిపుణులు పవన్

# విద్యకు పెద్దపీట వేసిన వైసిపి ప్రభుత్వం

## - మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ నార్పల సత్యనారాయణ

నార్పల రూరల్,

జూన్ 13 ప్రభాతవార్త

విద్యకు వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మార్కెట్ యార్డుమాజీచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో జగనన్న విద్యాకానుక పంపిణీ కార క్రమా నికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రా రంభమైన మొదటి రోజే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన పథకా లల్లో భాగంగా జగనన్న విద్యాకానుక కిట్లను ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ ్మ, స్కూల్ కమిటీ చైర్మన్ పల్లె బాలకృష్ణారెడ్డి, మన్నిల శివయ్య, గాండ్ల నాగరాజు, వేదాంతం మోహన్, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



విద్యాకానుక కిట్లను అందచేస్తున్న నార్పల సత్యనారాయణరెడ్డి

# తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు సముచిత న్యాయం

## బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య

గార్లదిన్నె,

జూన్ 13 ప్రభాతవార్త

గార్లదిన్నె నార్పల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టువంటి సమీక్ష సమావే శంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సమావే శములో వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు సముచిత న్యాయం రాజకీయంగా ఆర్థికంగా అన్ని రకాలుగా అభజవృద్ధి పథంలో నడవాలన్నా ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని అందులో భాగంగానే తెలు గుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బిసి డిక్లరేషన్ బిసి రక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మినరసింహులు, కురుబ సాధికారత రాష్ట్ర కన్వీనర్ గంగులకుంట రమణ, వడ్డెర సాధికార రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, శాలివాహన రాష్ట్ర కన్వీనర్ పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య

# చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి - ఏడిఏ రవికుమార్.

అనంతపురం రూరల్,

జూన్13ప్రభాతవార్త:

అనంత డివిజన్ పరిధిలోని రైతులందరికి చిరుధాన్యాల సా గుపై అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ డివిజన్ అధికారి రవికుమార్ తెలిపారు. మంగళవ ారం కృషి భవనంలో అనంత డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ మండల అధికారులు రైతులతో ఆయన చిరుధాన్యాల సాగుపై అవగా హన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చిరుధాన్యాల శాస్త్రవేత సుచరిత,ఆత్మ చైర్మన్ నరసింహారెడ్డి హజరైయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కలిగి ఉంటేనే ఆ సాగులో అధిక దిగుబడి సాధించవచ్చాని కావున వీటీపై ప్రతి అధికారి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓలు వెంకటేశ్వరప్రసాద్, శశికళ,సోమశేఖర్, శ్యాంసుం దరరెడ్డి,టెక్నికల్ ఏఓ సాయిలక్ష్మి,ఏఈఓలు మురళికృష్ణ,ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడిఏ రవికుమార్.

# నేత్ర మనోహరం కలశ కుంభాభిషేకం

అనంతపురం ఓల్డ్‌టౌన్,

జూన్ 13 ప్రభాతవార్త

నగరంలోని హెచ్ఎల్‌సి కాలనీలోని శ్రీచా ముండేశ్వరి ఆలయంలో 25వ వార్షి కోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ వారం గోపుర కలశానికి కుంభాభిషేకం నేత్ర మనోహరంగా సాగింది. అభిషేకానికి ముఖ్యఅతిథిగా శ్రీవిద్యాన్ళ సింహభా రతి స్వామి హాజరయ్యారు. ఉదయం ఆలయం లోని మూలవిరాట్టులకు పంచామృ తాభిషేకాలు నిర్వహించారు. వేదపండితులు సత్యనారాయణ, సాయి, శ్రీరా ములు ఆలయ ప్రాంగణంలో రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. నవగ్ర హహోమము, మన్యసూక్తం హోమాలను నిర్వహించి పూర్ణాహుతి చేశారు. మహామంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



హోమం నిర్వహిస్తున్న పండితులు

# స్పెషల్ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 13 ప్రభాతవార్త

జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా న్యాయసే వాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్, అనంతపురం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గరికపాటి దీనాబాబు అనంతపురం జిల్లా, శ్రీసత్యసాయిజిల్లా, పుట్టపర్తి వ్యాప్తంగా స్పెషల్ లోక్‌అదాలత్‌ను జూలై 22వతేదీ (నాల్గవ శనివారం) ఉదయం 10.30 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ స్పెషల్ లోక్‌అదాలత్‌లో మోటర్ ప్రమాద భరిత కేసులు, భూసేకరణ కేసులను రాజీ చేయడం జరుగుతుందన్నారు. కావునా సంబంధిత కక్షిదారులు స్పెషల్ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని తెలియచేశారు.

# ఫలించిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కృషి

**మొదటిపేజి తరువాయి...** రంగం సిద్దమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు అనధికారులు హాజరవుతు న్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళా డెయిరీ సభ్యులను, రైతులను సమీకరించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఇతర వైసీపీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. వరంగల్ జిల్లా ములకనూరులో సహకార రంగంలో పాలడెయిరీ పనిచేస్తోంది. ఆ డెయిరీ ఒకవైపు రైతులను ఆదుకుంటూ మరోవైపు లాభాలబాటలో పయనిస్తోంది. ములకనూరు పాలడెయిరీని గతంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఎంపి రంగయ్య తదితరులు పరిశీలించి వచ్చారు. అధికారులు కూడా వెళ్లి వచ్చారు. ములకనూరు పాలడెయిరీని స్ఫూర్తిగా తీసుకుని తోపుదుర్తి సహకార మహిళా ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమ్మ డెయిరీని నడపడానికి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సర్వం సిద్ధం చేశారు.

వ్యాపార దృక్పతంతో కాకుండా రైతు కుటుంబాలను ఒకువైపు ఆదుకుంటూ ఎక్కువ ధరతో పాలను కొని తక్కువ ధరతో పాలను విక్రయించే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. అమ్మా పాలడెయిరీ ద్వారా అమూల్ సంస్థ కొనుగోలు చేసే పాలకంటే ఒక రూపాయి ఎక్కువ చెల్లించి ఆరోక్య అనే పాల డెయిరీ వినియోగదారులకు ఇచ్చే ధర కంటే తక్కువగానే వినియోగ దారులకు అందజేయాలన్న లక్ష్యంతో అమ్మ డెయిరీని నడపాలని నిర్వహకులు నిర్ణయించారు. రోజు లక్ష లీటర్ల పాలను సేకరించాలని లక్ష్యంగా ఉన్నారు. ప్రధానంగా రాప్తాడు నియోజకవర్గంలోనూ, అనంతపురం రూర్ మంల లోనూ పెద్ద ఎత్తున పాడి రైతుల నుంచి పాలను సేకరించి నిబంధనల ప్రకారం పాసింగ్ చేసి పాకెట్ పాలను అనంతపురం, హిందూ పురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, తాడిపత్రి తదితర పట్టణాల్లో విక్రయించాలని సన్నాహాలు చేస్తున్నారు. తొలుత రాప్తాడు నియోజకవర్గంలో పాలు సేకరిస్తూ లక్ష్యాలను పెంచుకుంటూ వెళ్లిన తర్వాత ఇతర నియోజకవర్గాల్లో కూడా పాలను సేకరించాలని ఆలోచనలో ఉన్నారు. దాదాపు 20 కోట్ల పెట్టుబడితో 75వేల చదరపు అడుగుల స్థలంలో అమ్మ పాలడెయిరీని ఏర్పాటు చేశారు. ఈ డెయిరీ వల్ల 30వేల పాడి రైతులకు ఉపయోగపడుతుందని బావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా సహకార రంగంలో అమ్మ పాలడెయిరీని తోపుదుర్తి సహకార మహిళా ఫెడరేషన్ ఆధ్వర యంలో ముందుకు తీసుకెళ్లి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక సక్సస్‌ఫుల్ యూనిట్‌గానే ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆలోచన. పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నాణ్యమైన పాలను వినియోగదారులకు విక్రయించాలన్న లక్ష్యంతో అమ్మ డెయిరీని ఏర్పాటు చేశారు. నాణ్యమైన పాలతోపాటు ఇతర పాల ఉత్పత్తుల ను కూడా తయారు చేసి మార్కెట్‌లో వినియోగ దారులకు అమ్మకాలు చేయా లన్న లక్ష్యంతో ఉన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేసే ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్ తదితర ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొనను న్నారు. మంగళవారం సాయంత్రం అమ్మ పాలడెయిరీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, డిఎస్పీ శివరామిరెడ్డిలు పరిశీలించారు.

04ATP13_04ATP13.qxd 13-06-2023 PM 11:05 Page 1



# జగనన్నకు కావాలి మీ అండ దండ...ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ జూన్ 13 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి మీ బిడ్డ జగనన్నకు మరో సారి కావాలి మీ అండ దండ అంటు ఆయనతోనే మీ అభివృద్ధి సాధ్యమని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం పరిధిలో మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, సచివాలయాల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, వైకాపా నాయకుడు చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో గడప గడపకు వైకాపా ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధే ధ్యేంగా పనిచేస్తూ ఆర్థిక అసమానతలు తొలగిస్తూ అన్ని రంగాలందు పేదలు మొదటి స్థానంలో నిలువాలనే ఆకాంక్షతో మన సి.ఎం. పాలన సాగిస్తున్నారని అభివృద్ధికి మీరందరు అండగా నిలువాలని ఎమ్మెల్యే గడప గడపలో ప్రజలను కోరారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీటవేసి నిరుపేదల్లో విద్యశాతం పెంపొందించాలన్న సదుద్దేశంతో నాడు-నేడు, విద్యాదీవెన లాంటి పథకాలతో విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నారని సూచించారు. అదే సమయంలో ఫ్యామిలీ పిజీషియన్ పేరుతో అందరికి ఇంటివద్దకే వెళ్ళి ఉచిత వైద్యం అందిస్తున్నారని ఇదేకదా అభివృద్ధి అంటే అని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమపథకాలు తెలుపుతూ కరపత్రాలు ఇస్తూ ప్రతి లబ్ధిదారుడికి చేకూరిన లబ్ధి ఎంతన్నది వివరిస్తూ జగనన్నతోనే మనందరి భవిష్యత్తు ముడిపడిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గడప గడపకు తిరిగి సి.ఎం. జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోతో కూడిన స్టిక్కర్లను అతికించి సంక్షేమ పథకాలు, అభివృదిద్ధి తెలిపే కరపత్రాలు పంచారు. పాద యాత్ర సందర్భంగ మన సి.ఎం. ఇచ్చిన హామీలను నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు పరచి ఇచ్చిన మాట నిలుపుకున్నారని మీకు అందిన పథకాలు తెలిపి గుర్తించాలని వివరిం చేదుకే మన సి.ఎం. మీ ఇంటి వద్దకు పంపారని ప్రజలకు, లబ్ధిదారులకు ఎమ్మెల్యే వివరించారు. జగనన్న తోనే ఆంధ్ర రాష్ట్రం అన్ని రం గాలందు అభివృద్ధి చెందిం దని అభి.వృద్ధితో ప్రతిపక్షాల నోళ్ళకు తాళం గలిగిన దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని కాపు తెలిపారు. సి,ఎం. తన ఆలోచనలకు పదునుపెట్టి ప్రజల జీవనసరళిలో పెనుమార్పులు తెచ్చే సత్తావున్నా నాయకుడని సి.ఎం. అని కొంగొత్త ఆలోచనలు, మేదావుల సలహాలతో పాలనాపరంగా నిరుపేదలకు అవసరమైన కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని సమర్థవంతంగా అమలు పరుస్తూ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి-సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రవేశపెడుతూ అర్హు లైన లబ్ధిదారులకు అందిస్తూ దేశంలో పలువురి అభినందనలు అందు కుంటున్న మన సీఎంకు మరొక్కసారి అండగా ఉంటూ దీవించి మీ అభివృ ద్ధికి, మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని గడప గడపలో ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు, డి.టి.బసవకుమార్, పాల నాధికారి బలరాంరావు, ఏఈ లక్ష్మీనారాయణ, ఎస్.ఐ. రంగడు యాదవ్, సర్పంచిలు శ్రీనివా సులురెడ్డి, మల్లికార్జున, పరమే శ్వరప్ప, ఉప సర్పంచి లక్ష్మన్న, ఎంపిటిసి శివలింగప్ప, యాదవ సంఘం అధ్యక్షుడు సురేష్ యాదవ్, విద్యాక మిటి ఛైర్మెన్ తొండ వెంకటేశులు, వైకాపా నాయకులు పాటిల్ సందీప్‌రెడ్డి, సింగాడి మంజునాథ్, నల్లబండ్ల వంద్రప్ప, నాగయ్య, కాంతరావు, ఖాశీం పీర, హెచ్. ఽ.హను మంతరెడ్డి, గన్నిగౌడ, నిజ గుణ, నాగ, నరసింహ, రాంమూర్తి, రాజశేఖర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, పరందామరెడ్డి, నాగరాజు, పరమే శ్వర్, చాకలి మరిస్వామి, బసవరాజు, రమేష్, సున్నం జంబన్న, వీరేష్, షేకన్న, సచివాలయా సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



పులకుర్తి గడప గడపలో ఎమ్మెల్యే కాపు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తోంది

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

యల్లనూరు, జూన్ 13 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఒకటి, రెండవవార్డు బిసికాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు వైకాపా నాయ కులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు తిరు గుతూ సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వికలాంగులను ఆప్యాయంగా పలుక రిస్తూ ఫించన్ అందుతోందా అంటూ అని అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. కాలనీలో డ్రైనేజి సమస్య వుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఎంతో దృఢసంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతోందని తెలియచేశారు. కావునా మనందరం సుఖసంతోషాలతో వుండాలన్న అందరి జీవితాలు బాగుం డాలన్నా 2024లో జగనన్నకు ఓటు వేసి అత్యధిక మెజా ర్టీతో గెలిపిం చాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో తహ శీల్దార్ సుమతి, ఎంపిడిఒ వీ రాజు, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, ఇఒ ఆర్‌డి విజ యశేఖర్ నాయుడు, సర్పంచు రామాంజులరెడ్డి, ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప, హౌసింగ్ ఎఇ సుప్రజ, ఉపసర్పంచు సూరి, వైకాపా నాయకులు ఓబులేసు, జాఫర్, రామాంజి, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

# శ్రీవేంకటేశ్వరవైభవం పోస్టర్‌ను ఆవిష్కరించిన శ్రీశంకరవిజయేంద్రసరస్వతిస్వామీజీ

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 13 ప్రభాతవార్త

సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో అధిక శ్రావణమాసం జూలై 28,29 తేదీల్లో శుక్రవారం, శనివారం దశమి, ఏకాదశి తిథులను పురస్కరించుకుని అనంతపురం గుత్తిరోడ్డులోని శ్రీకన్వెక్షన్‌హాల్‌లో శ్రీవేంకటేశ్వరవైభవం కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశంకరవిజయేంద్రసరస్వతిస్వామీజీ కర్నూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ తిరుమలలో వైకుంఠవాసునికి జరిగేటువంటి సేవలన్నింటిని వైకుంఠవాసుని సేవలో ఒకరోజు అనే పేరుతో నిర్వహించడం అభినందనీయమని సాయిట్రస్ట్ సేవలను ఆయన అభినందిస్తూ ఈ కార్యక్రయం దిగ్విజయం కావాలని మంగళశాసనాలు చేశారు. ఈ సందర్భ ంగా సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ మాట్లాడుతూ జూలై 28వతేదీన ఊంజల్‌సేవ, అష్టదళ పద్మార్చన, సహస్రదీ పాలంకరణ, పవలింపుసేవలు వుంటాయన్నారు. 29న తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాతసేవ, స్థపనతిరుమంజనం, తోమాలసేవ, తులసిదళ అర్చన, వవిధ రకాల పుష్పాలతో పుష్పయాగం, తిరుప్పడసేవ, ఏడు శనివారాల వ్రతం, కళ్యాణోత్సవం, ముత్యాలహారతి, పవలింపుసేవతో కార్యక్రమం ముగు స్తుందన్నారు. మొత్తం 18 రకాలు సేవలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో 70 జంటలకు సేవ కర్తలుగా పాల్గొనే అవకాశం వుంటుందని మరిన్ని వివరాలకు విజయసా యికుమార్, ప్రెసిడెంట్ సాయిట్రస్ట్, అనంతపురం 8712345520కు సంప్రదించాలని తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీశంకరవిజయేంద్రసరస్వతి స్వామీజీ

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాం - డిసిహెచ్‌ఎస్‌ఒ ఎం.కృష్ణవేణి

అనంతపురం జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లాలోని ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా మెరుగైన వైద్యసేవలు అందిస్తామని డిస్ట్రిక్ కోఆర్డినేషన్ హాస్పిటల్ సర్వీసు ఆఫీసర్ (డిసిహెచ్ఎస్ఒ) ఎం.కృష్ణవేణి తెలిపారు. మంగళవారం ప్రభాతవార్త ప్రతి నిధితో ఆమె మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మూడు ఏరియా ఆస్పత్రులు, 7 కమ్యూనిటీ ఆస్పత్రులు ఉన్నా యని తెలిపారు. ప్రతి రోజూ సుమారు నాలుగువేల ఓపీలు వస్తున్నాయని చెప్పారు. 630 పడకలతో రోగులకు వైద్యసేవలు అందిస్తున్నామని అన్నారు. ఓపీ, కాన్పులు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఇలా పలు రకాల వైద్యసే వలు అందుతు న్నాయని చెప్పారు. వైద్యశాలలో ఎలాంటి మందుల కొరత లేదన్నారు. 530 మంది సిబ్బంది ఉన్నా రని, మిగిలిన 36 పోస్టులను కూడా త్వరలోనే భర్తి చేస్తామని అన్నారు. బోగస్ సర్టిపికేట్లతో ఉద్యోగం పొందిన 10 మంది ఉద్యోగులను కలెక్టర్ ఆదేశాలతో తొలగించామని తెలిపారు. ఇంకా బోగస్ సర్టిఫికేట్లతో ఉద్యోగం పొందిన వారి వివరాలను తెలుసుకుని గుర్తించేందుకు కమిటీ నియామకం జరగనుందని అన్నారు. ఆ కమిటీ ఉద్యోగుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలికి తీస్తుందని చెప్పారు. ఆగస్టు నెలాఖ రుకల్లా ఖాళీగా ఉన్న పోస్టులను కూడా భర్తీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో ఎలాంటి సమస్య ఉ న్నా.. . వైద్యసే వలు అందకు న్నా... డాక్టర్లు ఇబ్బందులకు గురి చేసినా ఎలాంటి సమస్య ఉన్నా కూడా తమకు తెలిపితే తగిన చర్యలు తీసుకుం టామని అన్నారు. సిబ్బంది కూడా బాధ్యతతో పని చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు.



మాట్లాడుతున్న డిసిహెచ్ఎస్ఒ కృష్ణవేణి

# ఓబిసి మహా సభకు రావాలంటూ సీఎంను ఆహ్వానించిన ఓబిసి నేతలు

## - సీఎం జగన్‌ను సన్మానించిన బిసి రమేష్‌గౌడ్

అనంతపురం సిటీ, జూన్ 13 ప్రభాతవార్త

ఓబిసి ఆధ్వర్యంలో ఆగస్టు 7న తిరుపతిలో నిర్వహించనున్న మహా సభకు హాజరు కావాలని ఓబిసి సం ఘం నేతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం ఆహ్వానించారు. కార్యక్రమంలో బిసి సంఘాల జేఏసీ నేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి విభాగం రీజనల్ అధ్యక్షులు బిసి రమేష్‌గౌడ్ పాల్గొని, సీఎంను సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. బిసిల పక్షపాతి అయిన సీఎం జగన్ ఓబిసి మహా సభకు తప్పకుండా హాజరై బిసిల సంక్షేమానికి మరింత కృషి చేయాలని వారు కోరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 40 నిమిషాలు సీఎం జగన్ ఓబిసి నేతలతో సమా వేశమై బిసిల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎంను కలిసిన వారిలో ఓబిసి జాతీయ అధ్యక్షులు జస్టిస్ ఈశ్వరయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశవ శంకర్రావు, శ్రీనివాసులు, శాంతకుమార్ యాదవ్ పాల్గొన్నారు.



సీఎం జగన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న బిసి రమేష్‌గౌడ్

# హంద్రీనీవా కాలువపై బ్రిడ్జీ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

## - కౌకుంట్ల-వై.రాంపురం మధ్య ఐదేళ్ళుగా ఆగిపోయిన బ్రిడ్జీ నిర్మాణ పనులు ప్రారంభం

ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.కౌకుంట్ల-వై.రాంపురం గ్రామాల హంద్రీనీవా కాలువపై జరుగుతున్న బిడ్జీ నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పరిశీలించారు. దాదాపు ఐదేళ్ళుగా బిడ్జీ నిర్మాణ ఆగిపోవడంతో కౌకుంట్ల, వై.రాంపురం తదితర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిన ఫలితంగా నిర్మాణ పనులు ప్రారంభమై కొనసాగుతున్నాయి.



మే 16న బ్రిడ్జీ నిర్మించాల్సిన ప్రదేశాన్ని పరిశీ లిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



మంగళవారం బిడ్జీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

# రీ సర్వేను సకాలంలో పూర్తీ చేయండి - సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తిరూరల్, జూన్ 13, ప్రభాతవార్త

జిల్లాలో రెండవ విడత రీ సర్వేలో భాగంగా ఎంపిక చేసిన 128 గ్రామాల యందు ఎంపిక చేసిన సమయంలోపు పూర్తీ చేయాలని గ్రౌండ్ ట్రూతింగ్, విలేజ్ సర్వే డేటా ఎంట్రీ, వెక్టోరైజేషన్, గ్రౌండ్ వ్యాలిడేషన్, డిఎల్ఆర్ ప్రక్రియ, 13వ నోటిఫికేషన్ విడుదల చేయడం, ఫైనల్ ఆర్ఓఆర్ ప్రక్రియలను సకాలంలో త్వరితగతిన పూర్తీ చేయాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కన్ఫరెన్స్ హాలు నుండి రీ సర్వే ప్రక్రియ, ఎఫ్‌పిఓఎల్ఆర్, మ్యూటేషన్స్, వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ తదితర అంశాలపై తహశీల్దార్లు, మండల, విలేజ్ సర్వేయర్లు తదితరులతో సంయుక్త కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా గ్రామాల్లో జూన్, జులై నెలలకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో తప్పకుండా చేరుకోవాలన్నారు. ఈ విషయమై తహశీల్దార్‌లు, మండల విలేజ్ సర్వేయర్లు ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. మొదటి విడతలో భాగంగా రీ సర్వే పూర్తయిన మూడుగ్రామాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తీ చేయాల న్నారు. మ్యూటేషన్ దరఖా స్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరిం చాల న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు డిఆర్ఓ కొండయ్య, సర్వే అండ్ల్యా ండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, జిల్లా రిజిస్ట్రార్ కృష్ణకుమారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



వీసీలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ తదితరులు

# చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

శింగనమల, జూన్ 13 ప్రభాతవార్త

రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించాలని జా యింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ వ్యవసాయ సిబ్బందికి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బండమీద పల్లి రైతు భరోసా కేంద్రంలో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెసి కేతన్ గార్గ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ, ఏడిఏ వెంక టరాముడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి కేతన్‌గార్గ్ మా ట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా చిరుధాన్యాల ఉత్పత్తిలో వెనుకబడి ఉన్నామని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చిరుధాన్యాల సాగును ప్రో త్సహించేందుకు 50 శాతం సబ్సిడిపై విత్తనం అందిస్తామన్నారు. అంతేకా కుండా రైతులు పండించిన చిరుధాన్యాలను కూడా మార్కెట్ ధరకు తామే కొనుగోలు చేస్తామని, కావున మండలంలోని ప్రతి ఒక్క రైతు చిరుధా న్యాల సాగుకోసం ముందుకు రావాలన్నారు. అనంతరం రైతులకు ఆ యన ఎరువుల నుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిస్టు శశికళ, తహశీల్దరు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మ లాకుమారి, మండల వ్యవసాయ అధికారి అనుమేష్‌కుమార్, సర్పంచు సరోజమ్మ ఏఈఓ అక్కమ్మ, విహెచ్ఎ అమరేష్, విఎఎ ఎంపిఈ ఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



మాట్లాడుతున్న అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ

# సీమలో యువగళం పాదయాత్ర చారిత్రాత్మకం - మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, జూన్ 13, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర రాయలసీమలో చారిత్రాత్మకమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బద్వేలు నియోజకవర్గం పరిధిలో నుండి రాయలసీమ పాదయాత్ర ముగించుకొని ఉమ్మడి నెల్లూరు జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా పల్లెతో పాటు టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు తదితరులు లోకేష్‌కు ఘన స్వాగతం పలికినట్లు పల్లె రఘునాథ్ రెడ్డి తెలియజేశారు. రాయలసీమ ప్రాంతంలో 124 రోజుల పాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 108 మండలాలు, 943 గ్రామాల మీదుగా 1587 కి.మీ. పాదయాత్ర చేసిన నారా లోకేష్ సీమ ప్రజల కష్టాలు గమనించి మిషన్ రాయలసీమ ప్రకటించారని పల్లె గుర్తు చేశారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



నారాలోకేష్‌తో పాటు పాదయాత్రలో నడుస్తున్న మాజీ మంత్రి పల్లె, కాలు శ్రీనివాసులు తదితరులు

# గాంధీజీ కలలుగన్న గ్రామస్వారాజ్యానికి ప్రతీకలు సచివాలయాలు..!

## - దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ - ఆమిద్యాలలో అట్టహాసంగా నూతన సచివాలయం ప్రారంభోత్సవం - హాజరైన జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ ఛైర్‌పర్సన్ యం.లిఖిత

ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయాలు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ ఛైర్‌పర్సన్ యం.లిఖిత అన్నారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని మంగళవారం అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో వారు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి పూజా కార్య క్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకే తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్క ఉద్యోగి అంకితభా వంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. సచివాలయాలు అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ప్రజలు వివిధ పనుల కోసం మండల కేంద్రాల్లోని కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి ప్రదీక్షిణలు చేసే ఇబ్బం దులు తొలగిపో యాయని ఉన్న ఊళ్లోనే దాదాపు 540 వర కు సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ పి.చం ద్రమౌళి, ఎంపీటీసీ ఓబయ్య, అగ్రి అడ్వైజరీ బోర్డు మండల ఛైర్మెన్ వెంకటేశులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బి.తేజోనాథ్, ఏడీసీసీ బ్యాంక్ మాజీ ఛైర్మెన్ పామిడి వీరాంజినేయులు, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, బెస్త, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు కె.వి.రమణ, కె.గోవిందు, నాయకులు బిదిరేపల్లి రాజేష్, భూపాల్‌రెడ్డి, కర్రెన్న, ఓబన్న మల్లప్ప, నాగరాజు, రాజన్నరెడ్డి, గోపాల్‌రెడ్డి, శివ, గురునాథ్‌రెడ్డి, సచివాలయ కార్యదర్శులు బాషా, శోభన్‌బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆమిద్యాలలో నూతన గ్రామ సచివాలయంను ప్రారంభిస్తున్న దృశ్యం

# టిడిపి గెలుపు తథ్యం - టిడిపి మేనిఫెస్టోతో జగన్ వెన్నులో వణుకు

## - కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పల్లె

అమడగూరు, జూన్ 13 ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమని, టిడిపి మేనిఫెస్టోతో జగన్ వెన్నులో వణుకు పుడుతోందని పుట్టపర్తి టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి కళ్యాణమండపంలో టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ బచ్చల పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధ ంగా వున్నారన్నారు. ప్రస్తుత ముఖమంత్రి ఒక అవకాశమంటూ అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టడంతో పాటు అరాచకాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. వీటిపై ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరి ంచాల్సిన బాధ్యత టిడిపి నాయకులు, కార్యకర్తలపై వుందన్నారు. చంద్ర బాబు నాయుడు మహిళల అభ్యున్నతి కోసం సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులు, మహిళలు, రైతులకు పెద్దపీట వేశా రని, మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు నెలకు 3 వేల భృతి కల్పిస్తామని చంద్రబాబు మేనిఫెస్టో రూపొందించారన్నారు. అంతేకాకుండా నిరుపేదలను సంపన్నులను చేసే విద ంగా పూర్ టు రిచ్, బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం, ప్రతి ఇంటికి మంచినీరు, అన్నదాతకు 20 వేల రూపాయల ఆర్థికసాయం, మహిళా మహాశక్తి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన మహిళలకు శ్రీనిధి కింద నెలకు 1500 రూపాయలు, తల్లి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంత మంది చదువ ుతున్న వారికి ప్రతి ఏటా 15 వేల రూపాయలు, యువగళం పథకం ద్వారా యువతకు 20 లక్షల ఉద్యోగాలు, యువ గళం నిధి కింద నిరుద్యోగ యువతకు నెలకు 3 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు రాత్రిం బవళ్లు సైనికుల్లా కష్టపడి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, హిందూపురం పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత ఆర్గనైజేసన్ సెక్రటరీ భాస్కర్, నియోజకవర్గం ట్రేడింగ్ కమిటీ సెక్రటరీ అంగడి అమర, టిఎన్‌టియుసి కార్యదర్శి స్టూడియో మూర్తి, నియోజకవర్గం కార్యదర్శి రామాంజులు, మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు కిష్టప్ప, బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు రహంతుల్లా, ఎస్ సి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వెంకటేష్, గ్రామ కమిటీ అధ్య క్షులు చంద్రమోహన్, సంజప్ప, లక్ష్మినారాయణ, సీనియర్ నాయకులు రా జారెడ్డి, రమణారెడ్డి, తుమిళ్‌రెడ్డి, పెద్దక శివారెడ్డి, తెలుగుయువత కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గాండ్ల చెన్నప్ప, చలమయ్య, తదితర నాయకులు, కార కర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# మట్కా వలయాన్ని ఛేదించారు..!

## ః సర్కిల్ పరిధిలో 28 మంది నిందితుల అరెస్టు - రూ. 5.15 లక్షలు స్వాధీనం

తాడిపత్రి, జూన్13, ప్రభాతవార్తః తాడిపత్రి పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని యాడికి సర్కిల్‌లో ఒకేసారి యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు పోలీ సులు దాడులు నిర్వహించి మట్కా వలయాన్ని ఛేదించారు. తాడిపత్రి డీఎస్పీ గంగయ్య ఆదేశాల మేరకు యాడికి సీఐ శంకర్‌రెడ్డి నేతృత్వంలో యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు ఎస్సైలు గురుప్ర సాద్‌రెడ్డి, ఖాజా హుసేన్, శ్రీనివాసులు విస్తృతంగా దాడులు చేసి మట్కా నిర్వహ కులపై ఉక్కుపాదం మోపారు. వీటికి సంబంధించిన వివరాలను యాడికి పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ గంగయ్య వివరించారు. యాడికి సర్కిల్‌లోని మూడు స్టేషన్ల పరిధిలో మట్కా రాస్తున్న 28 మందిపై దాడి చేసి రూ. 5.15 లక్షలు నగదు, 12 సెల్‌ఫోన్‌లను, మట్కా చిట్టీలను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల్లో యాడికికి చెందిన పాతకుంట్ల ఆదినారాయణ,పూల ఖాదర్‌బాషా, పెద్దపప్పూరు మండలానికి చెందిన సున్నపు శ్రీరాములు, వెన్నపూస రామ్మోహన్‌రెడ్డి, పెద్దవడుగూరు మండలానికి చెందిన తపిల మధు, కాలచ్ఁరం రాము,గుత్తి పట్టణానికి చెందిన మాతంగి రాములతో పాటు మరో 21 మంది ఉన్నట్లు ఆయన వివరించారు. మట్కా పేకాట వంటి జూదాల నిర్వహణను ఉపేక్షించేది లేదని, ఎస్పీ శ్రీనివాసరావు ఉత్త ర్వుల మేరకు తరచూ నిఘా ఉంచి వాటిని కట్టడి చేస్తామని డీఎస్పీ గంగయ్య పేర్కొన్నారు. విధి నిర్వహణలో చక్క టి ప్రతిభ కనబరచిన సీఐ, ఎస్సైలు, సిబ్బందిని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఒకే సారి సర్కిల్ మొత్తం జల్లడ పట్టి మట్కా నిర్వహకులను అరెస్టు చేయడం పట్ల పలువురు సర్వత్రా ప్రశంసలు కురిపిస్తున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ గంగయ్య

# ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టాలి

మొదటిపేజి తరువాయి... ఆదేశించారు. నల్లమాడ మండలంలోని దొన్నికోట, రెడ్డిపల్లి వద్ద జగనన్న లేఔట్‌లు, లబ్ధిదారుల సొంత స్థలాలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ లేఔట్‌లలో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు. దొన్నికోట, రెడ్డిపల్లి హౌసింగ్ లేఔట్‌లలో నేటికి ప్రారంభం కాని (నాన్ స్టార్టెడ్) వద్ద ఇళ్లు ఎక్కువగా ఉన్నాయని బుధవారం నిర్వహించే ప్రత్యేక డ్రైవ్‌లో ప్రతి ఇంటి నిర్మాణం ప్రతి ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న లేఔట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడి చంద్రమౌళిరెడ్డి, ఆర్‌డీఓ భాగ్యరేఖ, మండల ప్రత్యేకాధికారి నిర్మలజ్యోతి, ఎంపీడీఓ కొండన్న, తమశీల్దార్ దేవేంద్రనాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.